www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 30 నవంబర్ 2023

5

వైఎస్ఆర్

ఎపిఐఐసి జడ్ఎంగా నాగరాజు

బాధ్యతలు స్వీకరిస్తున్న నాగరాజు

ప్రజాశక్తి-కడప అర్బన్

వైఎస్ఆర్ జిల్లా ఎపిఐఐసి జోనల్ మేనేజర్‌గా జె.నాగరాజు బాధ్యతలు చేపట్టారు. ఏలూరు జిల్లా పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న నాగరాజు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎపిఐఐసి జోనల్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించారు. బుధవారం కలెక్టర్ విజయ్‌రామరాజుని మర్యాద పూర్వకంగా కలిశారు. బాధ్యతలు చేపట్టిన నాగరాజుకు కలెక్టర్ తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు తాను బాధ్యతలు చేపట్టానని తెలిపారు. కడప జోన్‌కు సంబంధించి ఎక్కువ పరిశ్రమలు వచ్చేలా, ఎక్కువ మందికి ఉపాధి అవకాశాలు దొరికేలా కృషి చేస్తానన్నారు.

పారిశ్రామికంగా బద్వేలు అభివృద్ధికి బాటలు : కలెక్టర్

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ విజయ్‌రామరాజు, ఎమ్మెల్యే సుధా

ప్రజాశక్తి-కడప

బద్వేలు నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి ఆ ప్రాంతంలో పేదరికాన్ని నిర్మూలించే దిశగా ప్రభుత్వం అభివృద్ధికి బాటలు వేస్తుందని కలెక్టర్ వి.విజయ్ రామరాజు తెలిపారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి జిల్లాలోని గోపవరం మండలంలో మైక్రో, స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద 68.49 ఎకరాల్లో నూతనంగా ఏర్పాటు చేయ తలపెట్టిన ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి వర్చువల్ విధానం ద్వారా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుంచి కలెక్టర్ వి.విజయ్ రామరాజుతో పాటు బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధ, కుడా ఛైర్మన్ గురు మోహన్, ఎపిఐఐసి డైరెక్టర్ గోపవరం ప్రభాకర్‌రెడ్డి, ఎపిఐఐసి కడప జెడ్ఎం కె.శ్రీనివాస మూర్తి హాజరయ్యారు. వర్చువల్ ద్వారా ముఖ్యమంత్రి కార్యక్రమం ముగిసిన అనంతరం బోర్డు మీటింగ్ హాలులో ఏర్పాటు చేసిన నూతన ఇండస్ట్రియల్ ఎస్టేట్‌కు సంబంధించిన శిలాఫలకాన్ని కలెక్టర్ ముఖ్య అతిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మైక్రో, స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం కింద జిల్లాలోని గోపవరం మండలంలో 68.49 ఎకరాల్లో ఏర్పాటవుతున్న నూతన ఇండస్ట్రియల్ ఎస్టేట్ అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.15.25 కోట్ల అంచనా వ్యయంతో ఆమోదం తెలిపారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పెట్టుబడి భాగస్వామ్యంతో ఏర్పాటు కానున్న ఈ నూతన ఇండస్ట్రియల్ ఎస్టేట్ అభివృద్ధికి ఎంఎస్ఇ-సిడిపి ద్వారా రూ.10.50 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులను, రూ.4.75 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ నిధులను వెచ్చించనున్నట్లు తెలిపారు. గోపవరం నూతన ఇండస్ట్రియల్ ఎస్టేట్ అభివృద్ధిలో భాగంగా అంతర్గత రోడ్లకు రూ.8.65 కోట్లు, వర్షపు నీటి డ్రైనేజీల కోసం రూ.4.29 కోట్లు, విద్యుత్ సరఫరాకు గాను రూ.2 కోట్లు, అత్యవసర ముందస్తు వైద్య సదుపాయాలకు గాను రూ.30 లక్షలు కలిపి మొత్తం రూ.15.25 కోట్లను ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే జిల్లాలో వందలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందనున్నాయన్నారు. ఇప్పటికే జిల్లాలో గోపవరం, కొప్పర్తి, పులివెందులలో నూతన పరిశ్రమల స్థాపనతో వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అందుతోందన్నారు. రాబోయే రోజుల్లో గోపవరం పారిశ్రామిక వాడ ద్వారా బద్వేలు నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలోకి రానుందన్నారు. సెంచరీ ప్లై పరిశ్రమ ద్వారా గోపవరం ప్రాంతం ఇప్పటికే పారిశ్రామిక గుర్తింపును పొందిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన పరిశ్రమల స్థాపనతో జిల్లాలో వేలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు జిల్లాను ఆర్థికంగా మరింత బలోపేతం చేసేందుకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలా కృషి చేస్తోందని పేర్కొన్నారు.

టిడిపితోనే ముస్లిం, మైనార్టీల భవిష్యత్తు

- మాజీ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఫరూక్

ప్రజాశక్తి-కడప అర్బన్

ముస్లిం, మైనార్టీల సంక్షేమం తెలుగుదేశం పార్టీ అధికారంలోనే సాధ్యపడుతుందని మాజీ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని ఓ కల్యాణ మండపంలో టిడిపి మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో ఉమ్మడి కడప జిల్లా ముస్లిం నాయకుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముస్లింల ఓటుతో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం ముస్లిం, మైనార్టీలకు ఏమి చేసిందని సూటిగా ప్రశ్నించారు. ఇంజినీరింగ్ కాలేజీలు, హజ్ హౌస్, షాది ఖానాలు నిర్మించిన ఘనత టిడిపిదేనని గుర్తు చేశారు. హజ్ యాత్రకు వెళ్లే ముస్లింల విడిది కోసం చంద్రబాబు కోట్లు వెచ్చించి హజ్‌హౌస్‌ను నిర్మిస్తే, మనుగడ లేకపోవడం ఎవరి బాధ్యత అని ప్రశ్నిస్తూ, ఆ బాధ్యత స్థానిక ఎమ్మెల్యేదేనని నిలదీశారు. కేవలం ఈ ప్రభుత్వం ఆర్భాటాల ప్రభుత్వమని, రాష్ట్రానికి, ముస్లిం, మైనార్టీలకు ఊరగబెట్టింది ఏమీ లేదని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి ముస్లింలు బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు. కదిరి మాజీ ఎమ్మెల్యే చాంద్‌బాషా మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం దుల్హన్ పథకం ద్వారా ముస్లిం యువత పెళ్లిళ్లకు రూ.50 వేలు అందిస్తే, జగన్ తాను అధికారంలోకి వస్తే రూ.లక్ష ఇస్తానని ఆ పథకానికి పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలనే నిబంధనలు పెట్టి నీరుగార్చారని విమర్శించారు. ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు చేసి వడ్డీ లేని రుణాలు మైనార్టీలకు ఇస్తానని చెప్పి, మైనార్టీలను మోసం చేశారన్నారు. చంద్రబాబును అరెస్టు చేస్తే, రోడ్లపై నిరసనలు చేశారని, జగన్ పాలనపై ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతుందన్నారు. ఈ ప్రభుత్వం ముస్లిం ద్రోహి అని అభివర్ణించారు. రాబోవు ఎన్నికల్లో ఈ ప్రభుత్వాన్ని ముస్లింలు గద్దె దింపి తీరాలన్నారు. టిడిపి జిల్లా అధ్యక్షులు లింగారెడ్డి మాట్లాడుతూ టిడిపి హయాంలో ప్రవేశపెట్టిన ముస్లిం సంక్షేమ పథకాలను ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. రూ.కోట్ల ముస్లిం సంక్షేమ నిధులు జగన్ సొంత కార్యక్రమాలకు వాడుకున్నారని ఆరోపించారు వైసిపి పాలనలో ముస్లిం మైనార్టీలకు తీవ్ర అన్యాయం జరిగిందని, తిరిగి టిడిపి అధికారంలోకి వస్తేనే న్యాయం జరుగుతుందని చెప్పారు. జనసేన జిల్లా ఇన్‌ఛార్జి సుంకర శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు కోసం టిడిపి, జనసేన కలిశాయన్నారు. ముస్లిం, మైనార్టీల ఓట్లను గంప గుత్తగా ప్రభుత్వం వాడుకొని, మోసం చేసిందన్నారు. జగన్ గద్దె దింపితేనే రాష్ట్రం బాగుపడుతుందన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి నిర్మల

మండలాభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం : ఎంపిపి

ప్రజాశక్తి-కలసపాడు

మండల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని ఎంపిపి బోధనబోయిన నిర్మల నారాయణ అన్నారు. బుధవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపిడిఒ మహబూబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల అభివృద్ధికి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు కలిసి సమిష్టిగా ఆదర్శ మండలంగా తీర్చిదిద్దేందుకు తగిన కృషి చేయాలని పేర్కొన్నారు. మండలంలో ఇంతవరకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, సచివాలయాల నుండి నాడు నేడు పాఠశాలల వరకు, అనేక కోట్ల రూపాయలను వెచ్చించామని చెప్పారు. తాగునీరు, పారిశుధ్యం, ఉపాధి హామీ పనులు, ఇంకా అనేక విధాలుగా అభివృద్ధిని సాధించి ప్రతి గ్రామానికి రహదారులను కల్పించామని తెలిపారు. జగనన్న కాలనీ, గంగయ్యపల్లిలో పనులు వేగవంతం చేయాలన్నారు. అధికారులు ప్రజలతో ఉండి వారి సమస్యలను తీర్చాలని చెప్పారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి అంకన పెద్దగురువురెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు పురుషోత్తంరెడ్డి, సర్పంచ్ సుధా రామకృష్ణారెడ్డి, సుజనా శ్రీనివాస్‌రెడ్డి, రాంబాబు, జయన్న, సంజయ్, రవణమ్మ రామసుబ్బారెడ్డి, ఎంపిటిసిలు రమేష్, కిషోర్ బేగం, కో-ఆప్షన్ నెంబర్లు, యుపిఆర్‌డి మురారి, వైసిపి నాయకులు నారాయణ, గురువురెడ్డి పాల్గొన్నారు.

రేపు రక్తదాన శిబిరం : 'మన్నూరు'

ప్రజాశక్తి-కడప అర్బన్

ప్రజల సౌకర్యార్థం 13 సంవత్సరాల నుంచి డిసెంబర్ ఒకటవ తేదీన పాత కలెక్టర్ కార్యాలయం వద్ద రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని దూదేకుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మన్నూర్ అక్బర్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు, చిన్న పిల్లలు, వృద్ధులు, మహిళలు సరైన పౌష్టిక ఆహారం లేక రక్త హీనతకు లోనవుతున్నారని తెలిపారు. ప్రమాదాల్లో రక్తం అందక ఇబ్బందులు పడుతున్నారని, వారందరికి రక్తం అందేవిధంగా తమ శిబిరం ద్వారా కృషిచేస్తున్నామన్నారు. ముస్లిం దూదేకుల వారు, ప్రజలు స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రజలకు అండగా నిలువాలని కోరారు. ఈ శిబిరాన్ని ఎస్పీ సిద్దార్థ కౌశల్ ప్రారంభిస్తారన్నారు. కడప డిఎస్‌పి షరీఫ్, డాక్టర్స్, అధికారులు ఇతర ప్రముఖులు హాజరవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఓబులేసు, గౌరవ సలహా దారులు బాబయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిఎం. బాషా, రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లి, రాష్ట్ర ట్రెజరర్ రూపనగుడి హుస్సేన్, రాష్ట్ర వర్కింగ్ కార్యదర్శి గగ్గుటూర్ నజీర్, జిల్లా అధ్యక్షులు మహబూబ్ బాషా, సుభాన్ బాషా, ఆటో నజీర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మన్నూరు అక్బర్

కేక్‌కట్ చేస్తున్న డాక్టర్ కృష్ణకిషోర్‌రెడ్డి

ఘనంగా డాక్టర్ కిషోర్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-చింతకొమ్మదిన్నె

టిడిపి రాష్ట్ర డాక్టర్ల సెల్ కన్వీనర్ డాక్టర్ పిచ్చిపాటి కృష్ణ కిషోర్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగరంలోని బాలాజీ ఆస్పత్రిలో టిడిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు డాక్టర్ కిషోర్ చేత కేక్‌కట్ చేయించి సంబరాలు చేసుకున్నారు. అనంతరం పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, డాక్టర్లు కిషోర్‌ని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు డి.వి.సుబ్బారెడ్డి, మాణిక్యాల వెంకటేష్, మాజీ జడ్‌పిటిసి సావిత్రమ్మ, నజీర్, ఆర్ఎస్ బ్రదర్ అధినేత వీర కుమార్‌రెడ్డి, పెట్రోల్ బంక్ రవిశంకర్‌రెడ్డి, సుబ్బయ్య, రామాంజనేయరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, వెంగల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రామమోహన్‌రెడ్డి, పీరు ప్రసాద్, నాగేంద్రరెడ్డి, కంది మహేష్, జిలాని, రెహ్మాన్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వంలో బిసిలకు రక్షణ కరువు

ప్రజాశక్తి-కడప అర్బన్

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బిసిలకు రక్షణ లేకుండా పోతోందని టిడిపి బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి భరత్ కుమార్ అన్నారు. బుధవారం టిడిపి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లా ఎల్లనూరు మండలంలో కురబ సామాజిక వర్గానికి సంబంధించిన టిడిపి సానుభూతిపరుడు నాగార్జున అనే వ్యక్తిని వైసిపి గుండాలు అతి కిరాతకంగా హత్య చేసి చంపడం దుర్మార్గమైన చర్యన్నారు. ప్రభుత్వం చేపట్టిన భూముల రీ-సర్వేలో భాగంగా రెడ్డి సామాజిక వర్గానికి సంబంధించిన వైసిపి కార్యకర్త అనుభవంలోని స్థలం నాగార్జున కుటుంబ సభ్యులదిగా తేలినదని చెప్పారు. వారి భూమి వద్దకు వెళ్లిన సందర్భంలో ఉద్దేశపూర్వకంగా వాళ్ళని చంపాలని కుట్ర చేసిన వైసిపి గుండాలు కాపు కాచి నాగార్జున మీద అతని కుటుంబ సభ్యుల మీద వేటకొడవల్లతో తీవ్రంగా దాడి చేశారని పేర్కొన్నారు. ఈ దాడిలో నాగార్జున మరణించగా ఆయన చిన్నాన్న ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని చెప్పారు. ఇలాంటి భయానక పరిస్థితులు రాష్ట్రంలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో బీసీ సెల్ కడప పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రెడ్డయ్య యాదవ్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

ప్రజాశక్తి-కడప అర్బన్ : కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాలలో బుధవారం ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్, రెడ్ రిబ్బన్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థ హ్యాండ్స్ ఫర్ యు సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరానికి స్పందన అభించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సలీం బాషా మాట్లా డుతూ రక్తదానం అన్ని దానాల కన్నా చాలా గొప్పదని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కె.నాగముని రెడ్డి, డాక్టర్ జి.విజయ లక్ష్మి, డాక్టర్ గురు మోహన్ రెడ్డి, డాక్టర్ పి.శచీదేవి మరియు వైద్య సిబ్బంది, హ్యాండ్స్ ఫర్ యు సంస్థ వ్యవస్థాపకులు, పి.సుబ్బారావు, బృహద బ్లడ్ సెంటర్ ఆరోగ్య వాలంటీర్లు పాల్గొన్నారు. విద్యార్థులందరికీ సర్టిఫికెట్లను అందచేశారు.

గ్రామీణులకు డిజిటల్ సేవలు!

- 557 రెవెన్యూ గ్రామాలపై సర్వే
- స్వామిత్వ పేరుతో డ్రోన్లతో మ్యాపింగ్
- ఇళ్లు, స్థలాలకు యాజమాన్య హక్కులు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

గ్రామీణులకు డిజిటల్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. జిల్లా పంచాయతీ కార్యాలయ అధికారులు స్వామిత్వ పథకం పేరుతో ఇళ్లు, ఇళ్లస్థలాల సర్వే నిర్వహణకు కసరత్తు ప్రారంభించారు. దశల వారీగా గ్రామాలను సర్వే చేయడంపై దృష్టి సారించారు. ఇళ్లు, ఇళ్లస్థలాలను గుర్తించి, శాశ్వత యాజమాన్య హక్కులను దఖలు పరచనున్నారు. ఫలితంగా గ్రామీణుల అనుభవంలోని ఇళ్లు, ఇళ్ల స్థలాలకు గుర్తింపుతోపాటు రిజిస్ట్రేషన్ ఆధారిత మార్కెట్ విలువను కూడా జోడించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

జిల్లాలో 557 పంచాయతీలు ఉన్నాయి. వీటి పరిధిలోని 2,245 గ్రామాల పరిధిలో 3.40 లక్షల గృహాలు ఉన్నాయి. 756 రెవెన్యూ గ్రామాలను స్వామిత్వ పథకం కింద డ్రోన్లతో సర్వేకు శ్రీకారం చుట్టారు. మొదటి విడత కింద ఎంపిక చేసిన 110 రెవెన్యూ గ్రామాల్లో 102 రెవెన్యూ గ్రామాల పరిధిలోని 25 వేల ఇళ్లు, ఇళ్లస్థలాలను మ్యాపింగ్ చేశారు. మిగిలిన ఎనిమిది గ్రామాలను త్వరలోనే డిజిటలీకరణ చేయనున్నారు. అనంతరం దశల వారీగా జిల్లాలోని 557 పంచాయతీలను డిజిటలీకరణ చేయనుండడం గమనార్హం.

ఆ ముగ్గురే కీలకం!

డిజిటలీకరణలో పంచాయతీ సెక్రటరీ, సర్వేయర్, విఆర్ఒలు కీలక పాత్ర పోషిస్తున్నారు. డ్రోన్ మ్యాపింగ్ అనంతరం ఇంటిటికీ వెళ్లి ఇళ్లు, ఇళ్లస్థలాల వివరాలను నమోదు చేయనున్నారు. ఎటువంటి వివాదం లేని ఇళ్లు, ఇళ్ల స్థలాలను డిజిటలీకరణ చేస్తున్నారు. డిజిటలీకరణతో గ్రామీణులకు, పట్టణ వాసుల తరహాలో ఇళ్లు, ఇళ్ల స్థలాలకు గుర్తింపు లభించనుంది. గ్రామాల డిజిటబలీకరణ అనంతరం గ్రామీణులకు సంబంధించిన గ్రామనర్తం, డికెటి, పట్టాలు అనే బేధం లేకుండా గ్రామీణుల ఆస్తులకు చట్టబద్ధమైన హక్కులు లభించనున్నట్లు తెలుస్తోంది. ఆర్ఒఆర్ తరహాలో ఆస్తుల రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం లభించనున్నట్లు తెలుస్తోంది. శాశ్వత భూహక్కు.. భూరక్ష పేరుతో గుర్తింపు కార్డులు జారీ చేయనున్నారు. ఫలితంగా గ్రామీణుల ఆస్తులకు రక్షణ లభించనుంది.

పెరుగనున్న పన్నుల భారం

జిల్లాలోని కడప, కమలాపురం, మైదుకూరు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పులివెందుల, బద్వేల్ నియోజకవర్గాల పరిధిలోని పట్టణ కేంద్రాలకు సమీపంలో ఉన్న గ్రామీణులకు ఆయాచిత వరం కానుందని అధికారులు పేర్కొంటున్నారు. గ్రామీణుల ఆస్తుల కొలతలు చేపట్టనున్న నేపథ్యంలో ఏటా ఐదు నుంచి 10 శాతం పన్నుభారం కూడా పెరిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు గ్రామాల్లో సెక్రటరీలు పెద్ద ఇళ్లు, పక్కా గృహాలు, పూరిళ్ల ఆధారంగా పన్ను వసూలు చేయడం తెలిసిందే. స్వామిత్వ సర్వే అనంతరం కొలతల ఆధారంగా పక్కా పన్నులు విధించే ప్రమాదం కూడా ఉందని చెప్పవచ్చు ఏదేమైనా ఇళ్లు, ఇళ్లస్థలాలకు శాస్త్రీయ పన్ను విధింపు స్వాగతించగదగిదే. అయితే గ్రామీణులకు వర్తించే పన్నులు, పట్టణ వాసుల తరహాలో ఉంటే భరించడం కష్టమేననే వాదన వినిపిస్తోంది.

డిజిటలీకరణతో ప్రయోజనం

డిజిటలీకరణతో గ్రామీణులకు అధిక ప్రయోజనం చేకూరనుంది. ఎటువంటి వివాదాలు లేని ఆస్తులకు శాశ్వత భూహక్కు లభించనుంది. ఫలితంగా ప్రజల ఆస్తులకు మార్కెట్ విలువ ఆధారిత రేటు లభిస్తుంది. ఫలితంగా రక్షణతోపాటు ఆర్థిక భద్రత, స్తోమత చేకూరుతుంది.

- ప్రభాకరరెడ్డి, డిపిఒ, కడప.

సిద్ధవటం కోట నమూనాను ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-కడప అర్బన్

నగరం అభివృద్ధి, ఆధునికీకరణలో భాగంగా ప్రధాన కూడళ్లలో సిద్ధవటం కోట నమూనాను ఏర్పాటు చేయాలని సౌత్ ఇండియా టూరిజం హెరిటేజ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జ్యోతి జార్జ్ ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నగర పాలక మున్సిపల్ కమిషనర్ జి.సూర్య సాయి ప్రవీణ్ చంద్ కృషి హర్షణీయమని ఎప్పుడూ జరగనంతగా చేస్తున్న రోడ్ల విస్తరణ,డ్రైనేజి వ్యవస్థ రూపకల్పనతో ప్రజల మన్ననలు పొందుతున్నారడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని తెలిపారు. ఆధునికీకరణలో భాగంగా కడప ఏడురోడ్లు సర్కిల్‌లో గండికోట నమూనా ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోందని పేర్కొన్నారు. జిల్లాకు సిద్ధవటం కోట, గండికోట రెండు కళ్ళు లాంటివని తెలిపారు. రెండు కోటలకు ప్రాధాన్యత కల్పించే విధంగా సిద్ధవటం కోట నమూనాను కడప నగరం నడిబొడ్డున ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని విద్యార్థుల నిరసన

ప్రజాశక్తి-కడప

తమ న్యాయమైన డిమాండ్లను, సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల విద్యార్థులు పెద్ద ఎత్తున కళాశాల ఎదుట ఆందోళన నిర్వహించారు. ప్రిన్సిపల్ డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రతి ఏడాది విద్యార్థుల నుండి స్పోర్ట్స్ కల్చరల్ ఫండ్ వసూలు చేస్తున్నారని, ఆ డబ్బులతో విద్యార్థులు కోరిన విధంగా ఆ విభాగాలకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించకపోవడం, నిర్వహిస్తామన్నా డబ్బులు లేవని చెప్పడం సరికాదన్నారు. ఇంటర్ కాలేజ్ ఫెస్ట్‌ను మూడు రోజులపాటు నిర్వహించాలని తాము కోరుతున్నామని దానికి ప్రిన్సిపల్ అంగీకరించడం లేదన్నారు. శాప్ డైరెక్టర్ మైకేల్ డేనియల్ ప్రదీప్ కుమార్ విద్యార్థుల సమస్యలు తెలుసుకొని అక్కడికి వచ్చారు. విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలపై ప్రిన్సిపల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్, విద్యార్థులతో కలిసి మైఖేల్ చర్చించారు. సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ప్రిన్సిపల్ డాక్టర్ రవీంద్రనాథ్ హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళన విరమించారు.

భారీ స్కోరు దిశగా నార్త్ జోన్ జట్టు

ప్రజాశక్తి-కడప

జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎసిఎ అండర్-23 మెన్ మల్టీ డే ఇంటర్ జోనల్ క్రికెట్ టోర్నీలో భాగంగా బుధవారం కెఎస్ఆర్ఎం క్రికెట్ మైదానంలో నార్త్ జోన్, సెంట్రల్ జోన్ జట్ల మధ్య మ్యాచ్ ప్రారంభమైంది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన నార్త్ జోన్ జట్టు హర్షవర్దన్ (120 పరుగులు), రాహుల్ (101 పరుగులు) చేయడంతో భారీ స్కోరు దిశగా పయనిస్తోంది. మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 90 ఓవర్లలో 3 వికెట్లు నష్టానికి 379 పరుగులు చేసింది. సెంట్రల్ జోన్ జట్టులోని పి.నవీన్ రెండు వికెట్లు తీసుకున్నాడు. **రెస్ట్ ఆఫ్ జూన్ జట్టు 358/9 :** కెఒఆర్ఎం క్రికెట్ మైదానంలో జరిగిన వేరొక మ్యాచ్‌లో దత్తారెడ్డి సెంచరీ చేయడంతో రెస్ట్ ఆఫ్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 89.3 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 358 పరుగులు చేసింది. సౌత్ జోన్ జట్టులోని మల్లికార్జున 3,సంతోష్ కుమార్ 3, అఖిల్ సలుంకే 2 వికెట్లు తీసుకున్నారు.

క్రీడా రంగానికి పెద్దపీట : ఉప ముఖ్యమంత్రి

ప్రజాశక్తి-కడప : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో క్రీడారంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ స్టేడియంలో గ్యాలరీ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురా వాలన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ కె.సురేష్ బాబు, కార్పొరేటర్లు సూర్యనారాయణ రావు, షేక్ మొహమ్మద్ షఫీ, మల్లికార్జున, నాయకులు తోట కృష్ణ, హాయ్ మహేష్, ఎఇ ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

'జీవన్ ఉత్సవ్' కొత్త పాలసీ ప్రారంభం

ప్రజాశక్తి-కడప అర్బన్

ప్రజలు ఎలాంటి లాభాలున్న పాలసీ కోరుకుంటారో, అలాంటి పాలసీ ఎల్ఐసి బుధవారం జీవన్ ఉత్సవ్ పేరుతో విడుదల చేసిందని సీనియర్ డివిజనల్ మేనేజర్ కె.గిరిధర్ అన్నారు. కడప డివిజనల్ ఆఫీస్ ఆవరణలో 'జీవన్ ఉత్సవ్ పాలసీ' వేడుకలను జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం ఐదేళ్లపాటు అంటే తక్కువ కాలం ప్రీమియం చెల్లించే వెసులబాటు ఉందని, 90 రోజుల పసితనం నుంచి 65 సంవత్సరాల వయసు వరకు ఈ పాలసీ ఇస్తామన్నారు. 18 సంవత్సరాలు వయసు దాటాక ఆదాయ ప్రయోజనం పొందవచ్చున్నారు. ఈ పాలసీ కింద లోన్, విత్ డ్రావల్ సదుపాయాలు ఉన్నాయని అన్నారు. ప్రీమియం చెల్లింపు కాలంలో ప్రతి ఏటా బీమా మొత్తానికి అదనంగా వెయ్యికి రూ.40 చొప్పున గ్యారెంటీడ్ అడిషన్ పాలసీలో కలుస్తుందన్నారు. కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ శ్యాంసుందర్రావు, మేనేజర్ సేల్స్ శ్రీనివాస్, ఇతర డివిజనల్ మేనేజర్లు సత్య శ్రీనివాస్, సత్య ప్రసాద్, ఆనందరావు పాల్గొన్నారు.

రెవెన్యూ పెట్రోల్ బంక్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ విజయ్‌రామరాజు

రెవెన్యూ పెట్రోల్ బంక్ ప్రారంభం

ప్రజాశక్తి - కడప

రెవెన్యూ సంక్షేమంతో పాటు ప్రజలకు నాణ్యమైన సదుపాయం కల్పించేందుకు రెవెన్యూ వెల్ఫేర్ ఫిల్లింగ్ స్టేషన్ (పెట్రోల్ బంక్)ను బుధవారం కలెక్టర్ విజయ్ రామరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ వెల్ఫేర్‌కు సంబంధించి ఆదాయం సమకూర్చాలనే ఉద్దేశంతో రెవెన్యూ అధికారులతో చర్చించి రెవిన్యూ సంక్షేమానికి ఒక ఆక్టివిటీని చేయదలచి పోలీస్, ప్రిజన్స్ శాఖల లాగా రెవిన్యూ వెల్ఫేర్ ఫిల్లింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ పెట్రోల్ బంక్ ద్వారా రెవెన్యూ సంక్షేమంతో పాటు ప్రజలకు నాణ్యమైన ఇంధనమును అందించేందుకు దోహదపడుతుందని, ప్రజలు సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. జిల్లాలో మిగతా ప్రాంతాలలో కూడా ఇదే విధమైన పెట్రోల్ బంక్‌లను ఏర్పాటు చేసే విధంగా రెవెన్యూ డివిజనల్ అధికారులకు సూచించామన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్, డిఆర్ఒ గంగాధర్ గౌడ్, కడప ఆర్‌డిఒ జి.ఆర్.మధుసూదన్, బిపిసిఎల్ స్టేట్ హెడ్ అచ్మాన్ త్రేహన్, బిపిసిఎల్ ట్రెజరీ మేనేజర్ మనోజ్ కన్నారిల్, తహశీల్దార్ శివరామిరెడ్డి ఇతర రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి-కడప అర్బన్

కార్తీకమాసం సందర్భంగా కల్లూరు చిన్న ఎల్లారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు లయన్ కల్లూరు బాల ఎల్లారెడ్డి వృద్ధులకు అన్నదానం చేశారు. కడప సబ్ జైలు వద్ద ఉన్న చౌడేశ్వరి వృద్ధాశ్రమంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. వృద్ధులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విశ్రాంత ఉప విద్యాశాఖ అధికారి వి.నాగముని రెడ్డి, సోన్నం ప్రసాదరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం : బిఎస్‌పి

ప్రజాశక్తి-బి.కోడూరు

ఎన్నో ఏళ్లుగా అగ్రకుల పార్టీల అధికార దాహంతో పేద ప్రజలను పట్టించుకోవడం లేదని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని బిఎస్‌పి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గౌస్‌పీర్ అన్నారు. బుధవారం మండల ఇన్‌ఛార్జి రామలక్ష్మయ్య ఆధ్వర్యంలో రామసముద్రం, అక్కుపాలెం, బి.కోడూరు, గుంతపల్లి గ్రామాలలో డిసెంబర్ 6న నిర్వహించనున్న బహుజన రాజ్యాధికార చైతన్య సభ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.

చేపల ప్రదర్శనను తిలకించిన విద్యార్థులు

ప్రజాశక్తి-కడప

జంతు శాస్త్ర శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు కడప మున్సిపల్ స్టేడియంలో నిర్వహిస్తున్న చేపల ప్రదర్శనను బుధవారం సందర్శించారు. కళాశాల ప్రధాన చార్యులు డాక్టర్ జి.రవీంద్రనాథ్ మాట్లాడుతూ కడపలో పెద్ద ఎత్తున ఇటువంటి చేపల ప్రదర్శనలు నిర్వహించటం ఎంతో గొప్ప విషయమన్నారు. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగించుకొని వివిధ రకాల చేపలను సందర్శించాలని తెలియజేశారు. జంతు శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి.రవిశేకర్ మాట్లాడుతూ తృతీయ సంవత్సర విద్యార్థులు తమ సిలబస్‌లో చదువుతున్నటువంటి అనేక రకాల చేపలను క్షేత్ర పర్యటన ద్వారా ప్రత్యక్షంగా వీక్షించారన్నారు. విద్యార్థులు వాటి వివరాలను కూడా ఎంతో ఆసక్తితో నమోదు చేసుకున్నారని తెలిపారు. అధ్యాపకులు డాక్టర్ వై.సావిత్రి మాట్లాడుతూ చేపలు ఎంతో మంచి పోషక విలువలు కలిగినటువంటి జంతువులని ప్రతి ఒకరు కూడా చేపలను వారి ఆహార పద్ధతులలో చేర్చుకోవడం ద్వారా మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో మహేష్, జంతుశాస్త్ర విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

చేపల ప్రదర్శనను తిలకిస్తున్న ప్రభుత్వ పురుషుల కళాశాల విద్యార్థులు

విలేకరులతో మాట్లాడుతున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

విభిన్నప్రతిభావంతులకు చేయూతనివ్వాలి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

విభిన్నప్రతిభావంతులకు చేయూతనివ్వాలని ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి కోరారు. స్థానికంగా బుధవారం విభిన్నప్రతిభావంతులకు ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతులకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. వీరికి అవసరమైన పరికరాలు ఇచ్చేందుకు ఆ లింకో సంస్థ, విభిన్నప్రతిభావంతుల సంస్థ సహకారంతో జిల్లా వ్యాప్తంగా క్యాంపులను ఏర్పాటు చేస్తూ పరికరాలను అందిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే ఈరోజు రూ.5.25 కోట్లతో పలు పరికరాలను కొనుగోలు చేసిందన్నారు. అనంతరం వైసిపి నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతూ ఎంపీ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ వైసిపికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పులివెందుల ఒఎస్‌డి అనిల్ కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు.

వైసిపి జెండాను ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు

చియ్యపాడులో రూ.26 కోట్ల సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని చియ్యపాడు గ్రామంలో వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాల ద్వారా రూ. 27 కోట్లు అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరిందని ఎంపిపి టి.లక్షుమయ్య తెలిపారు. గ్రామంలో బుధవారం ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని సచివాలయంలో నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఎంపిపి, మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. గ్రామంలో వైసిపి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి రాధాకృష్ణవేణి, సర్పంచ్ రమేష్‌బాబు, ఎంపిటిసిలు ఎస్‌ఆర్ బాల నరసింహారెడ్డి, సుబ్బరామిరెడ్డి, పివి రమణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, సచివాలయ కన్వీనర్లు రాజేంద్రనాథ్‌రెడ్డి, అశోక్, వందన, మహేష్, నిరంజన్‌రెడ్డి, ఓబులేసు, సారథులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల : నగర పంచాయతీ 7వ సచివాలయం పరిధిలోని 14,15 కౌన్సిల్ వార్డులకు సంబంధించి మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ మాట్లాడుతూ 7వ సచివాలయం పరిధిలో రూ.19 కోట్ల మేర వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు లబ్ధి చేకూరిందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, జిల్లా విద్యా విభాగం ప్రధాన కార్యదర్శి షాహిద్, వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కొండాపురం : చౌటిపల్లెలో వైసిపి జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

కొండాపురం : రాష్ట్రానికి మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవసరమని మండలంలోని చౌటిపల్లె గ్రామ వైసిపి నాయకులు కోరారు. చౌటిపల్లె గ్రామ సచివాలయం సమీపంలో బుధవారం వైసిపి మండల కన్వీనర్ వెంగళ జగదీశ్వర్‌రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు వెల్లాల రామలింగేశ్వరరెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, సుబ్బారెడ్డి, సంతోష్ కుమార్‌రెడ్డి, వైసిపి శ్రీకాంత్, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వేంపల్లె : వైసిపి ప్రభుత్వం అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఆ పార్టీ మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి అన్నారు. వేంపల్లెలోని 5వ సచివాలయ పరిధిలో బుధవారం ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కరోనా సమయంలో సైతం సంక్షేమ, అభివృద్ధి పథకాలను పరుగులు పెట్టించారని తెలిపారు. 5వ సచివాలయ పరిధిలో రూ.34.34 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపిపి లక్ష్మిగాయత్రి, జె సోమశేఖర్‌రెడ్డి, వాక్ కమిటీ డైరెక్టర్ మునీర్, ఎంపిటిసి హబీబుల్లా, వార్డు మెంబర్ సురేంద్ర, బ్రహ్మయ్య, సచివాలయ కన్వీనర్, వెంకటరాజు, ఎస్సీ సెల్ కన్వీనర్ జయరాములు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పులివెందుల రూరల్ : రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే మళ్లీ సిఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే రావాలని పురపాలక వైస్ చైర్మన్ వైయస్ మనోహర్‌రెడ్డి, పురపాలక చైర్మన్ డాక్టర్ వల్లపు వరప్రసాద్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని ఉలిమెళ్ల సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా వారు విచ్చేశారు. రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్‌రెడ్డి, వైస్ చైర్మన్ హఫీజ్, జేసీఎస్ ఇన్‌ఛార్జి పార్వతల్లి కిషోర్, కౌన్సిలర్లు పద్మావతి శ్రీనివాస రెడ్డి, గంగా లక్ష్మీదేవి ఆధ్వర్యంలో అందిన సంక్షేమ పథకాల జాబితా.. వాటి మొత్తం రూ.27కోట్ల కు సంబంధించిన బోర్డింగ్‌ను, పార్టీ జెండాను మనోహర్‌రెడ్డి ఎగురవేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, జేసీఎస్ చంద్రమోళీ, రసూల్, సిద్దయ్య, మాబూ పీరా, సంపత్, వార్డ్ కౌన్సిలర్లు ఖాదర్‌బాషా, షాహిద్, రాజేశ్వర్, రంగనాయకులు, గృహ సారథులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ముద్దనూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలు పథకాలు అమలు చేస్తున్నారని వైసిపి మండలశాఖ అధ్యక్షులు నడమల శ్రీధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కె.తిమ్మాపురం గ్రామంలో బుధవారం శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వైసిపి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు రాజుల శివశంకర్ రెడ్డి, రమణారెడ్డి, వార్డు మెంబర్ సూర్యనారాయణరెడ్డి, నాయకులు తిరుమలేష్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, అశ్వర్థరెడ్డి, రామసుబ్బారెడ్డి, నాగముద్దరెడ్డి, రామకృష్ణయ్య, ఓబుల్‌రెడ్డి, శివారెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

కెపి ఉల్లి రైతులను ఆదుకోవాలని వినతి

ప్రజాశక్తి - దువ్వూరు

కెపి ఉల్లి రైతులను ఆదుకోవాలని మండల రైతులు బుధవారం ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డిని కోరారు. ఈ మేరకు రైతులు మాట్లాడుతూ కెపి ఉల్లి రూ.3వేలు పలుకుతోందని, కొందరు దళారులు తూకాలు రైతులకు అనామత్తుగా కొనుగోలు చేస్తున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో గత్యంతరంలేక పంటను పొలంలో పెట్టుకోలేక అమ్ముకుంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నాఫెడ్ ద్వారా గాని తగిన గిట్టుబాటు కల్పించాలని కెపి ఉల్లి రైతులు కోరారు.

నాడు దేశ సేవలో.. నేడు రైతు సేవలో

రైతులకు సరసమైన ధరలో ముళ్లకంచె విక్రయాలు

తయారైన ముళ్లకంచె

ప్రజాశక్తి - సింహాద్రిపురం

దేశ రక్షణలో భాగంగా బార్డర్‌లో పనిచేసి రిటైర్‌మెంట్ పొందిన అనంతరం రైతుల కోసం కొత్త ఆలోచనతో ఫెన్సింగ్, ముళ్ల కంచె విక్రయాలు చేపట్టారు. సింహాద్రిపురానికి చెందిన వెన్నపూస మహేశ్వర్‌రెడ్డి 1998లో ఆర్మీలో చేరారు. ఆయన రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాల్లో జవాన్‌గా విధులు నిర్వహిస్తూ 2015లో రిటైర్డ్ అయ్యారు. అనంతరం 2016లో రైతులు తమ పొలాల గట్ల వెంబడి కంచె లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న తరుణంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఇండస్ట్రీస్‌ను ఏర్పాటు చేశారు. దీని ద్వారా రైతులకు కావాల్సిన ముళ్లకంచే,ఫెన్సింగ్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. నాణ్యమైన వాటిని సరసమైన ధరలకే విక్రయిస్తూ అందరి మన్ననలు పొందారు. ఫెన్సింగ్(జాలరి), ముళ్లకంచె మైకాన్, బెకార్ట్‌తోపాటు ఇతర ప్రముఖ కంపెనీలకు చెందిన నాణ్యమైన వస్తువును ఉపయోగించి తయారీ చేస్తున్నారు.

ఇతర రాష్ట్రాల నుంచి రైతుల కొనుగోలు..

ప్రారంభంలో ఇతర రాష్ట్రాలకు చెందిన రైతులు సైతం వచ్చి ముళ్లకంచె, ఫెన్సింగ్ సామగ్రిని కొనుగోలు చేసేవారు. జిల్లా కేంద్రమైన అనంతపురంలో, పులివెందుల నియోజకవర్గంలో మొదటిసారిగా పరిశ్రమను సింహాద్రిపురంలో ఏర్పాటు చేశారు. పరిశ్రమ ఏర్పాటు చేసిన తక్కువ సమయంలోనే రైతులకు నాణ్యమైన సామగ్రిని ఇవ్వడంతో అందరి ఆదరాభిమానాలు పొందారు.

ఇనుప కడ్డీలు, సిమెంటు విక్రయాలు..

రైతులకు కావలసిన ఇనుప కంచెతో పాటు ఇంటికి అవసరమైన కడ్డీలు సైతం అందుబాటులో ఉంచారు. శ్రీరామ, శ్రీ కంపెనీలకు చెందిన ఇనుప కడ్డీలైన 6 ఎంఎం నుంచి 20 ఎంఎం వరకు సరసమైన ధరలకే విక్రయిస్తున్నారు. రాంకో కంపెనీకి చెందిన సిమెంట్ సైతం విక్రయిస్తున్నారు.

రైతుల సంక్షేమమే లక్ష్యం

రైతులకు తక్కువ ధరలోనే నాణ్యమైన సామగ్రిని ఇవ్వడమే లక్ష్యం. ఫెన్సింగ్ అన్ని సైజులలో అందుబాటులో ఉంచాం. ముళ్లకంచె సైతం రైతులకు సరసమైన ధరకే ఇస్తున్నాం.

- మహేశ్వర్‌రెడ్డి, యజమాని

భూపేష్‌రెడ్డిని ఆదరిద్దాం.. గెలిపిద్దాం

- దేవగుడి యూత్, టిడిపి మండల శాఖ అధ్యక్షులు నాగేశ్వరరెడ్డి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

టిడిపి జమ్మలమడుగు ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డిని ఆదరించి, ఎమ్మెల్యేగా గెలిపిద్దామని దేవగుడి యూత్, టిడిపి జమ్మలమడుగు మండలశాఖ అధ్యక్షులు నాగే శ్వరరెడ్డి కోరారు. బుధవారం ఆయన 'ప్రజా శక్తి'తో మాట్లాడుతూ యువకుడు, ఉత్సాహవంతుడు, అభివృద్ధి చేయాలనే సంకల్పం, ఒక విజన్ ఉన్న నాయకుడు భూపేష్‌రెడ్డి అన్నారు. రామసుబ్బారెడ్డి, ఆదినారాయణరెడ్డి టిడిపిని వీడిన తర్వాత జమ్మలమడుగులో తెలుగుదేశానికి ఒక నాయకుడంటూ లేకుండా పోయిన సందర్భంలో ముందుచూపుతో, నిరంకుశంగా వ్యవహరిస్తున్న వైసిపి ప్రభుత్వానికి, ఇక్కడి స్థానిక ప్రతినిధికి ఎదురుగా నిలబడిన వ్యక్తి భూపేష్‌రెడ్డి అన్నారు. వైసిపి చిల్లర రాజకీయాలకు చరమ గీతం పాడాలంటే భూపేష్‌రెడ్డిని గెలిపించాలని నియోజకవర్గ ప్రజలను కోరుతున్నామన్నారు. ఈ ప్రభుత్వంలో నియోజకవర్గంలో ఎక్కడే కానీ అభివృద్ధి లేదనే విషయాన్ని ప్రజలు గమనిం చాలన్నారు. వైసిపి ప్రభుత్వంలో పేదవాడు బతికే పరిస్థితి లేదన్నారు. నియోజకవర్గ ప్రజలకు మంచి చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చిన మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి కుమారుడిగా జిల్లా ప్రజలకు భూపేష్‌రెడ్డి సుపరిచితుడన్నారు. నియోజకవర్గ కేంద్రం జమ్మలమడుగు అయినా ముద్దనూరు, కొండాపురం, ఎర్రగుంట్ల మండలాల్లో పార్టీ కార్యాల యాలను ఏర్పాటు చేసి అక్కడి ప్రజలకు అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారన్నారు. ఆ మేరకే లోకేష్ యువగళం యాత్రకు కొండాపురం మండలంలోని పలుగ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారన్నారు. ఆ భయంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి స్థానిక నియోజకవర్గ ప్రజాప్రతినిధి గండికోట ముంపు గ్రామాల ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరితే.. ఆ మేరకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు. ఆయా గ్రామాల ప్రజలకు పరోక్షంగా మేలు జరిగేలా కృషి చేయడంలో భూపేష్‌రెడ్డిని ముంపు బాధితులు గుర్తు పెట్టుకోవాలన్నారు. 2024లో ఆయనను ఆదరించాలన్నారు. బాదుడే బాదుడు, బాబుతో నేను, భవిష్యత్‌కు గ్యారెంటీ వంటి కార్యక్రమాలతో నియోజకవర్గంలోని ప్రతి గడపకు ఒక బిడ్డగా, మనవడిగా, మీ సోదరునిగా, మీకు భరోసా కల్పించే నాయకుడుగా భూపేష్‌రెడ్డి వస్తున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిగా, జమ్మలమడుగు ఎమ్మెల్యేగా భూపేష్‌రెడ్డిని గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ టిడిపికి ఓటు వేయాలని నాగేశ్వరరెడ్డి కోరారు.

అర్హులకు భూ పంపిణీ : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఖాజీపేట

అర్హులకు భూ పంపిణీ చేపడుతున్నట్లు ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నాగసానిపల్లె, ఏటూరు, దుంపలగట్టు, పత్తూరు గ్రామాలకు చెందిన దాదాపు 90 మంది అర్హులకు భూ పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ భూ పంపిణీని ముఖ్యమంత్రి చేపట్టనున్నారని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో అర్హత ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ కో-ఆప్షన్స్ సభ్యులు అచ్చుకట్ల కరీముల్లా, ఎంపీపీ అబుబకర్ సిద్ధిక్, అగ్రహారం సహకార సంఘం అధ్యక్షులు పివి రాఘవరెడ్డి, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు మున్వర్ హుస్సేన్, దుంపలగట్టు సర్పంచ్ రెడ్యం రామకృష్ణారెడ్డి, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి, మండల వైసిపి కన్వీనర్ దుగ్గిరెడ్డి మురళీ మోహన్‌రెడ్డి, అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

భూ పట్టాలను అందజేస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

దువ్వూరు : అసైన్‌మెంట్ కమిటీ ద్వారా 14 మంది లబ్ధిదారులకు 20 ఎకరాలపైగా భూమి పంపిణీ పట్టాలను మైదుకూరు ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి పంపిణీ చేశారు. రెవెన్యూ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ భూములను సాగు చేసుకోవచ్చన్నారు. డికేటి పట్టాలను అమ్మినా, కొన్నా నేరమని తెలిపారు. జలకళ ద్వారా రైతులకు బోరు, మోటర్లను ఉచితంగా ఇస్తామన్నారు. తహశీల్దార్ రమా కుమారి, ఎంపిడిఒ జగదీశ్వర్‌రెడ్డి, ఎంపిపి కానాల జయచంద్రారెడ్డి, జెడ్పిటిసి మేరువ కృష్ణయ్య, మండల వైసిపి కన్వీనర్ చిరాకి బాషా, నాయకులు సంఘన హరినాథ్‌రెడ్డి, ఇరగంరెడ్డి శంకర్‌రెడ్డి, వీరారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మైనార్టీ నాయకులు

కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

కాంగ్రెస్ పార్టీ ఒక్కటే మైనార్టీ ప్రజల హక్కులను కాపాడడంతోపాటు పార్టీ పాలనలో భద్రత కూడా కల్పిస్తుందని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. బుధవారం గరుగువీధి, గాంధీ రోడ్డులో ఉన్న పలువురు ముస్లింలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. షేక్ షబానా, మహబూబ్ పీర్, మహబూబ్ బాషా (మాస్)తోపాటు పలువురికి తులసిరెడ్డి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మైనార్టీలకు వ్యతిరేకంగా అనేక విధానపరమైన నిర్ణయాలు తీసుకుందన్నారు. కేంద్రంలోని బిజెపి చేతిలో వైసిపి, టిడిపి, జనసేన కీలుబొమ్మలుగా మారినట్లు చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్య, ఉద్యోగాల్లో ముస్లిం మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు సమానంగా ముస్లిం మైనార్టీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ను అమలు చేసినట్లు తెలిపారు. మైనార్టీ కార్పొరేషన్ కింద లక్షాలాది మంది మైనార్టీలకు స్వయం ఉపాధి కల్పించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, రామకృష్ణ, నరసింహారెడ్డి, అమర్నాథరెడ్డి, బాలం సుబ్బరాయుడు, వేమయ్య, బద్రి పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో మొర్రాయిపల్లె పాఠశాల ప్రాజెక్టు

ప్రజాశక్తి - చాపాడు

ఆజాదీకా విద్యా అమృత్ మహోత్సవ్ మైక్రో ఇన్నోవేటివ్ ప్రాజెక్ట్స్‌లో భాగంగా జాతీయస్థాయిలో మండల పరిధిలోని మొర్రాయపల్లె ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులుగా పనిచేసిన ఎం.నాగలక్ష్మిదేవి రూపొందించిన బేసిక్ మ్యాథమెటిక్స్ అండ్ పర్మినెంట్ టిఎల్ఎం ప్రాజెక్ట్ మొదటి స్థానంలో నిలిచిందని ఎంఇఒ రవిశంకర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 4525 ప్రాజెక్టులు చేయగా అందులో నాగలక్ష్మిదేవి ప్రాజెక్ట్ రాష్ట్రస్థాయికి ఎంపికైంది. 26 జిల్లాల నుండి వచ్చిన అన్ని ప్రాజెక్టుల నుండి 15 ప్రాజెక్టులను ఎంపిక చేశారు. ఇందులో కూడా ఈ ప్రాజెక్టును జాతీయస్థాయికి ఎంపికైంది. ప్రస్తుతం జాతీయస్థాయిలో కూడా మెదటి స్థానంలో నిలిచింది. నాగలక్ష్మిదేవి వినూత్నంగా ఆలోచించి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాడు-నేడు మొదటి దశ పనులలో విద్యార్థులు ప్రాథమిక దశలో గణితంలో ఎదుర్కొనే కొన్ని సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడానికి కిటికీ నిర్మాణంతోపాటు ఎంతో చక్కటి ఏర్పాటు చేశారు. ప్రాజెక్ట్ జాతీయ స్థాయిలో మెదటి స్థానంలో నిలిచిన సందర్భంగా బుధవారం కస్తూర్బా పాఠశాల ఆవరణలో సన్మానించారు. కార్యక్రమంలో ఎంఇఒ-2 వంశీకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టు వీడియోను జిల్లాలోని అందరూ ఉపా ధ్యాయులు చూసి మంచి రేటింగ్ ఇవ్వడం ద్వారా ప్రాజెక్టు నేషనల్ లెవెల్‌కు ఎంపికైందని, సహకరించిన ప్రతి ఒక్కరికి నాగలక్ష్మిదేవి ధన్యవాదాలు తెలిపారు.

నాగలక్ష్మిదేవిని సన్మానిస్తున్న విద్యాశాఖ అధికారులు

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి - చక్రాయపేట

జిల్లాలో ప్రసిద్ధి చెందిన గండి వీరాంజనేయ స్వామి ఆలయానికి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి కడప నగరం చిన్నచౌక్ రెడ్డి కాలనీకి చెందిన ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ బండి పిచ్చిరెడ్డి సతీమణి విజయ కుటుంబ సభ్యులు రూ. 1,00,116 విరాళం అందజేశారు. వీరికి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ, ప్రసాదాలు, స్వామివారి చిత్ర పటం, శేష వస్త్రంతో వేద ఆశీర్వచనం చేసినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుందరెడ్డి తెలిపారు. దాత మాట్లాడుతూ గండి క్షేత్రంలో నిత్యాన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలుసుకుని తన వంతుగా విరాళం ఇచ్చానని తెలిపారు.

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్

ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

ప్రజా సమస్యలపై సభ్యులు ప్రత్యేకదృష్టి పెట్టాలని పురపాలక వైస్ చైర్మన్ వైయస్ మనోహర్‌రెడ్డి, పురపాలక చైర్మన్ డాక్టర్ వల్లపు వరప్రసాద్ పేర్కొన్నారు. మున్సిపాలిటీలో బుధవారం ఉదయం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలన్నారు. వార్డుల్లో ఏవైనా సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కౌన్సిలర్లు సత్వరమే చర్యలు తీసుకోవాలని సూచించారు. సిసి రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పురపాలక వైస్ చైర్మన్ హఫీజ్, మునిసిపల్ అధికారులు, కౌన్సిలర్లు కిషోర్, తోటి కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండల కేంద్రమైన సింహాద్రిపురంలోని అయ్యప్పస్వామి ముడవ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. సంగమేశ్వర కాలనీలోని అయ్యప్పస్వామి ఆలయంలో అర్చకులు భాస్కరశర్మ, గురుస్వామి చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు, మండలపూజ నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామోత్సవం సందర్భంగా శ్రీహరి వారి కోలాటం, డీజే, మహిసాసుర మర్దిని వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పెద్ద ఎత్తున అయ్యప్పస్వామి, శివ మాలధారులు పాల్గొన్నారు.

పులివెందుల రూరల్ : పట్టణంలోని శ్రీ మిట్టమల్లేశ్వర స్వామి ఆలయంలో అయ్యప్ప స్వాములకు బుధవారం ఎంపీ అవినాష్‌రెడ్డి భిక్ష ఏర్పాటు చేశారు. గత మండల కాలంగా ఆలయంలో దాతల సహకారంతో నిత్య అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా బుధవారం ఎంపీ భిక్ష ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

మైనార్టీలకు సముచిత స్థానం కల్పించాలి

వేంపల్లె : పార్టీ పదవుల్లో మైనార్టీలకు సముచిత స్థానం కల్పించేలా పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలని టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ కోరారు. బుధవారం కడప నగరంలో జరిగిన టిడిపి ఉమ్మడి జిల్లాల మైనార్టీ సమావేశానికి వేంపల్లె నుండి టిడిపి మైనార్టీ నాయకులు తరలి వెళ్లారు. మైనార్టీ సమావేశంలో జరిగిన చర్చల్లో మహమ్మద్ షబ్బీర్ మాట్లాడుతూ చట్టసభల్లో, నామినేట్ పోస్టుల్లో, ఉపాధి కల్పన, విద్యలో, ప్రాధాన్యతగల తగు పదవుల్లో, పార్టీ కోసం పని చేసిన మైనార్టీ కార్యకర్తలకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. రాష్ట్రంలో 12 శాతం ఉన్న ముస్లింలకు ఎక్కువగా ఎమ్మెల్యే సీట్లుతోపాటు మంత్రి పదవులు, ఎమ్మెల్సీలు, నామినేటెడ్ పదవులు ఇచ్చి ముస్లింల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. సమావేశంలో మైనార్టీ జిల్లా కార్యదర్శి పూల అల్లాబకష్, మండల మైనార్టీ ఉపాధ్యక్షులు ఇలి యాస్, మండల ప్రధాన కార్యదర్శి మహబూబ్ షరీఫ్, లాడెన్ ఆసానుల్లా పాల్గొన్నారు.

హెచ్ఐవి పట్ల అవగాహన ఉండాలి

వేంపల్లె : హెచ్ఐవి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి, దాన్ని నియంత్రించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ నాగేంద్ర అన్నారు. బుధవారం స్థానిక వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు హెచ్ఐవిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ హెచ్ఐవి ఎంత తొందరగా గుర్తిస్తే అంత తొందరగా వైరస్ లక్షణాలను తగ్గించే చికిత్స ప్రారంభించవచ్చు అన్నారు. రిబ్బన్ క్లబ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ వ్యాధి సంక్రమణ గురించి వివరించారు. ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అవగాహన కల్పించేందుకు విద్యార్థులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో రెడ్ రిబ్బన్ క్లబ్ కౌన్సిలర్ ఆంజనేయులు, డాక్టర్ మల్లేశ్వరమ్మ, డాక్టర్ సతీష్, ఎఎన్ఎం దేవి, కంప్యూటర్ అధ్యాపకులు షఫీవుద్దీన్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రత్యేక శ్రద్ధతో బోధించాలి

వేంపల్లె : చదువులో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేకశ్రద్ధ పెట్టి బోధించాలని సమగ్ర శిక్ష సిఎంఒ కేశవరెడ్డి కోరారు. జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో బుధవారం జరిగిన కాంప్లెక్స్ సమావేశాన్ని కేశవరెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమావేశాలకు ఉపాధ్యాయులు కచ్చితంగా హాజరుకావాలన్నారు. కాంప్లెక్స్ సమా వేశంలో హెచ్ఎం శివ మునెమ్మ, నాగాంజనేయులు, రవికుమార్, దస్తగిరి, డిఆర్పీ చెరుకూరి శ్రీనివాసులు, సిఆర్పిలు కళ్యాణి, సూర్య కుమారి, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

బిటెక్ రవికి ఘన స్వాగతం

వేంపల్లె : పులివెందుల టిడిపి ఇన్‌ఛార్జి బిటెక్ రవీంద్రనాథ్‌రెడ్డికి వేంపల్లెలో ఘన స్వాగతం పలికారు. ఆయన కడప జైలు నుండి బుధవారం విడుదలై వేంపల్లె మీదుగా పులివెందులకు వెళ్లారు. ఈ సందర్భంగా టిడిపి మండల మైనార్టీ కన్వీనర్ తెలంగాణవలి ఆధ్వర్యంలో స్థానిక హనుమాన్ జంక్షన్ వద్ద నాయకులు రవికి బాణాసంచా కాల్చి పూలమాలలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పూల అల్లాబకష్, మహబూబ్ షరీఫ్, ఈశ్వరయ్య, అబ్దుల్, బాలకృష్ణారెడ్డి, ఇలియాస్, వెల్డింగ్ బాషా, అమానుల్లా, పోతిరెడ్డి శివ, భాను కిరణ్, రెడ్డయ్య, గండికోట శివ, వీరభద్ర పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, KADAPA.

S.O.P.No. 12/2023

Ampavathina @ Ampavathi @ Ampapathi Ramasudhakar, Aged 59 years, S/o Late Subbaiah, Hindu, Business, Flat, D.No.5/723, Devangapeta, Proddatur Town, Y.S.R.Kadapa (Dist). **...Petitioner**

Vs

NIL. **...Respondent**

నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా క్రింద కనబరచిన షెడ్యూలు దాఖలా ఆస్తి లేట్ అంపాపత్తి రామక్రిష్ణ మరియు ఆయన భార్య వెంకటమ్మకు సంబంధించినది. వారిరువురూ ఆస్తికి పైన తెలిపిన వాదిని వారసునిగా తీర్మానించమని మరియు Successorగా తీర్మానించమని వాది రాజశ్రీ కోర్టు నందు దావా దాఖలు చేసియున్నారు. కనుక ఎవ్వరికైనా క్రింద షెడ్యూలు దాఖలా ఆస్తి పై వాది అయిన అంపాపత్తిన@ అంపావతి@ అంపాపతి రామసుధాకర్‌ను వారసునిగా, హక్కుదారుకి తీర్మానించటానికి ఎవ్వరికైనా ఎటువంటి ఆక్షేపనలు వున్న యెడల పైన తెలిపిన రాజశ్రీ కోర్టు వారి ఎదుట 18/12/2023వ తేదీన ఉదయం 10.30 ని॥ హాజరై ఆక్షేపనలు తెలుపుకోగలరు. లేనియెడల వాదిని క్రింద కనబరచిన షెడ్యూలు దాఖలా ఆస్తికి వాదిని వారసునిగా తీర్మానించుటలో ఎవ్వరికి ఎటువంటి అభ్యంతరాలు లేవని తీర్మానించబడును.

SCHEDULE

YSR Kadapa District, Kadapa Rural Sub-District, Chennur Mandal, Chennur Grama panchayati, Chennur Village, the house property bearing Door No.12/186, Situated in Sy.No.859/2 to the extent of Ac.0-02 1/2 cents out of AC.1-90 cents bounded as follows:

East: House of Sagili Veera Reddy, West: Rasta, North: House site of Sadhu Nagalakshumma, South: House of Beechuvaripalli Gangamma.

Within these boundaries, the above property measured from east to west 89 links or 59.33 feet or 17.979 meters and north to south 27 links on east and 32 links on west or feet or 18 feet on east or 21 feet on west or 5.45 meters on east and 6.36 meters with all easement rights.

T.MOHAN KRISHNA
DUGGARAJU ARAVINDH
Advocates,
KADAPA. Cell:9440992361.

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, PRODDATUR

O.S.No. 257/21

Dr. Yeddula Venkata Rama Muni Reddy S/o. Chinna Venkata Subba Reddy. aged about:80 years, Hindu, Doctor, Resident of bearing D. No 3/925. YMR Colony, Proddatur town and Municipality. Kadapa District. Aadhar No.6593 3186 2049)

Undela Raja Gopal Reddy S/o.Obula Reddy, aged about:63 ears. Hindu. Business, Resident of bearing D.No.2/855-22, Y.S. Nagar, Proddatur town and Municipality, Kadapa District. (Aadhar No.6297 4454 6294).

Katasani Madhava Reddy S/o. Pedda Subba Reddy, aged about 59 years, Hindu, Business, Resident of bearing D.No 4/944, Venateswarla peta Street. Proddatur town and Municipality, Kadapa District. (Aadhar No.6086 1106 9678).

Palla Nagamaiah S/o. Nagabhusanam, aged about 66 years, Hindu, Business. Resident of bearing D.No.11/86, Lakshmi Nagar Colony, Mydukur Road, Proddatur town and Mandal, Kadapa District. (Aadhar No.4560 7028 4912). **...Plaintiffs**

Vs

Gangireddy Mohesh Reddy and 7 others. **...Defendants**

2. Gellella Sanjeeva Reddy S/o. Sanjeeva Reddy, aged about 35 Years Hindu, Business, resident of bearing D.No. 3/65, Hanumanagooty Village and post, Yerraguntla Mandal, Kadapa Dist. **...2వ ప్రతివాది**

ఈ నెంబర్ దావాలోని వాదులు ప్లయింటు షెడ్యూలు దాఖలా 1 , 2 ఐటంలపై డిక్లరేషన్ ఆఫ్ టైటిల్ మరియు స్వాధీనం కోరి అలాగే 3వ షెడ్యూలు పై మాండిటరీ ఇంజక్షన్ కోరి మరియు 18-04-2018, 27-07-2016 మరియు 19-06-2020 null అండ్ void చేయవలయునని రాజశ్రీ కోర్టు నందు దాఖలు చేసియున్నారు. అయితే 2 వ ప్రతివాది అయిన నీవు 08 /12 /2023 వ తేదీన పగలు 10-30 గంటలకు పై కోర్టు యెదుట హాజరయి ఆక్షేపణలు తెలుపుకోవలెయును. లేనంతట పరోక్షంగా తీర్మానించబడును.

C.SYAMA SUNDARA REDDY
V.NANDA KISHORE REDDY
Advocates,
PRODDATUR